క్లుప్తంగా

భీమ్‌గల్ తైబజార్ వేలం ధర రూ.9.91లక్షలు

మోర్తాడ్: భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలో తైబజార్ వసూలు చేయడానికి వేలం పాటను నిర్వహించగా ఈసారి రూ.9.91లక్షలకు వేలం ధర ఖరారైనట్లు కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. రెండు రోజుల కింద వేలం పాట నిర్వహించగా గత ఆర్థిక సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువ ఆదాయం మున్సిపాలిటీకి లభించనుందని ఆయన తెలిపారు.

మోర్తాడ్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పృథ్వీరాజ్



మోర్తాడ్: మోర్తాడ్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా జక్కం పృథ్వీరాజ్‌ను ఎంపిక చేశారు. ఆదివారం ఉగాది సందర్భంగా సమావేశం నిర్వహించిన సంఘం సభ్యులు నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

అంతర్జాతీయ గణిత సదస్సులో కోనాపూర్ హెచ్‌ఎం



కమ్మర్‌పల్లి: కోనాపూర్ జెడ్పీహెచ్ హెచ్‌ఎం చౌడారపు రామ్‌ప్రసాద్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆన్‌లైన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. సదస్సులో గణిత బోధనలో ద్విభాషా దృశ్య ఉపకరణాలు అనే అంశంపై హెచ్‌ఎం రామ్‌ప్రసాద్ పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులు గణితంలోని కొన్ని క్లిష్టమైన అధ్యాయాలు క్షేత్ర గణితం, రేఖా గణితం లాంటి అధ్యాయాలు నేర్చుకోవడంలో ఇబ్బందులను పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గణిత బోధనలో దృశ్య బోధనోపకరణాలను మాతృ భాష తెలుగు, బోధనా భాష ఇంగ్లీష్‌లో తయారు చేసి విద్యార్థులకు బోధించడం వల్ల విషయాన్ని త్వరగా అర్థం చేసుకుంటారని రాంప్రసాద్ తెలిపారు.

నేడు సాలూర సొసైటీ మహాజన సభ

బోధన్: సాలూర సొసైటీ మహాజన సభ చైర్మన్ అల్లె జనార్దన్ అధ్యక్షతన సోమవారం ఉదయం 10.30 గంటలకు సొసైటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు సొసైటీ సీఈవో బస్వంత్‌రావు పటేల్ తెలిపారు. సంఘ డైరెక్టర్లు, సభ్యులు, రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

భీమ్‌గల్‌కు ఎమ్మెల్యే రాక



మోర్తాడ్: బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సోమవారం భీమ్‌గల్, బాబాపూర్‌లలో నిర్వహించే రంజాన్ వేడుకలలో పాల్గొననున్నారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య తెలిపారు.

రంజాన్ తోఫా పంపిణీ

రుద్రూర్: పొతంగల్ మండల కేంద్రంలో ఆదివారం రంజాన్ తోఫాను స్థానిక నాయకుడు గంధపు రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పులకంటి సాయిలు, మన్సూర్, దత్తు, రసూల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి వెండి కిరీటం బహూకరణ



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని జంబి హన్మాన్ దేవాలయంలోని ఆంజనేయ స్వామికి స్థానిక సెల్ పాయింట్ యజమాని సూర్య దంపతులు సుమారు రూ. లక్ష విలువ చేసే వెండి కిరీటాన్ని బహూకరించారు. ఆదివారం ఉగాది పండగను పురస్కరించుకొని ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి వెండి కిరీటాన్ని బహూకరించారు. ఆలయ అర్చకులు రమేష్‌చంద్రశాస్త్రి పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహాల ఊరేగింపు



వేల్పూర్: పడగల్‌లో రామాలయం బ్రహ్మోత్సవాలు ఆదివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. బ్రహోత్సవాలలో భాగంగా తొలిరోజు పూజా కార్యక్రమాలతో బోయవాడలో ఉత్సవ మూర్తులను భాజాభజంత్రీల మధ్య ఊరేగించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌టౌన్: నాగలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పెర్కిట్: ఉగాది వేడుకల్లో క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



కమ్మర్‌పల్లి: చౌట్‌పల్లి గుండు హన్మాన్ ఆలయంలో పూజలు చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి



ముప్కాల్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

ఘనంగా ఉగాది వేడుకలు

విశ్వావసు నామ ఉగాది వేడుకలు బోధన్, బాన్సువాడ, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొన్నారు. ఇళ్ల వద్ద షడ్రుచుల పచ్చడిని తయారు చేసి బంధు మిత్రులతో కలిసి సేవించారు. ఆలయాల వద్ద సామూహికంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. పురోహితులు ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం వినిపించారు. పండుగ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు గ్రామాల్లో జడకొప్పులాట ఆడారు. – సాక్షి నెట్‌వర్క్



రెంజల్: దూపల్లిలో జడకొప్పులాట



కోటగిరిలో ఉగాది పచ్చడి పంపిణీ



బోధన్: ఆర్య సమాజ్ మందిరంలో యజ్ఞం



బోధన్‌లోని మారుతి మందిర్‌లో..



నాగంపేట్‌లో వేంకటేశ్వరుడి కల్యాణం



రుద్రూర్ మండలం చిక్కడపల్లిలో పంచాంగం వినిపిస్తున్న పరమేశ్వర మహరాజ్



నందిపేట: కేదారీశ్వర ఆశ్రమంలో పంచాంగం వింటున్న మంగిరాములు మహరాజ్, భక్తులు



ఉగాది ఉత్సవాల్లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

కందకుర్తిలో ఉగాది ఉత్సవం

రెంజల్(బోధన్): ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ జయంతి సందర్భంగా ఆయన పూర్వీకుల గ్రామమైన కందకుర్తిలో ఆదివారం ఉగాది ఉత్సవాలను సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహిచారు. కందకుర్తి శాఖ ఆధ్వర్యంలో సంఘ్ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తి కావడంతో పరం పుర్షన నిర్వహించారు.



ఆర్య సమాజ్‌లో ఉగాది వేడుకలు

బోధన్: బోధన్ పట్టణ కేంద్రంలోని దయానంద్ గోశాల ఆర్య సమాజ్ మందిరంలో ఆదివారం ఉగాది వేడుకలు,ఆర్య సమాజ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా యజ్ఞం చేశారు. షడ్రుచుల పచ్చడిని పంపిణీ చేసి ఆర్య సమాజ్ జెండా ఆవిష్కరించారు.



నవీపేటలో పురోహితుడిని సన్మానిస్తున్న వీడీసీ ప్రతినిధులు



వేల్పూర్ రామాలయంలో ..



ఎడపల్లి: శ్రీరామ మఠంలో పంచాంగ పఠనం



బోధన్‌లోని శ్రీ ఏకచక్రేశ్వర ఆలయంలో..



ముప్కాల్ మండల కేంద్రంలో గంగాజలంతో గురడిరెడ్డి సంఘ సభ్యులు

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

బోధన్‌టౌన్(బోధన్): ముస్లింలు రంజాన్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య అన్నారు. బోధన్‌లోని ఈద్గాతోపాటు ప్రార్థనా మందిరాలను ఆదివారం ఆయన సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఏసీపీ శ్రీనివాస్, సీఐలు ఉన్నారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సీపీ సాయి చైతన్య

నూతన కార్యవర్గాల ఎన్నిక

■ పద్మశాలి సంఘం..

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని ఓం పద్మశాలీ విజయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా చింత హన్మంతు, ఉపాధ్యక్షుడిగా చింత సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శంకర్, కోశాధికారులుగా చింత హన్మంతు(ఆర్‌ఎంపీ), పోతు అర్జున్, చిలివేరి దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా చిలివేరి గంగాప్రసాద్, పెండెం మినేష్, బొడ్డు రాజారాం, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడి అందజేశారు.



■ విశ్వబ్రహ్మణ సంఘం..

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామ విశ్వబ్రహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక వీరాబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మ శివరామకృష్ణ, కోశాధికారిగా సాగర్, సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.





■ ఆదర్శ పటేల్ మున్నూరుకాపు సంఘం..

మోర్తాడ్: మోర్తాడ్‌లోని ఆదర్శ పటేల్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా బొందిల చంద్రశేఖర్, కోశాధికారిగా నూగూరు విజయ్, కార్యదర్శిగా మాసుల అశోక్, సంయుక్త కార్యదర్శిగా నూగురు వినయ్‌లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను, సలహాదారులను ఎంపిక చేశారు. ఏడాది పాటు కొత్త కార్యవర్గం పని చేయనుంది.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

కమ్మర్‌పల్లి: హాసాకొత్తూర్‌లో రూ.15 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. పీసీసీ అధికార ప్రతినిధి బి. వేణుగోపాల్‌యాదవ్, నాయకులు రవి, నర్సయ్య, రేవతి గంగాధర్, పడిగెల ప్రవీణ్, మేడం రమేష్, బుచ్చన్న, ఎడ్ల శ్రీకాంత్, గోపిడి లింగారెడ్డి పాల్గొన్నారు.

చాకిర్యాల్, కోడిచర్లలో..

బాల్కొండ: మెండోరా మండలం చాకిర్యాల్, కోడిచర్ల గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకిర్యాల్‌కు రూ.20 లక్షలు, కోడిచర్లకు రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. సీసీ రోడ్లు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

వేంకటేశ్వర ఆలయంలో..

మోర్తాడ్: మోర్తాడ్‌లోని వేంకటేశ్వర ఆలయంలో సీసీ బెడ్‌ను నిర్మాణానికి సీడీఎఫ్ అదనపు నిధుల నుంచి రూ.8.50 లక్షలు కేటాయించి ఆదివారం భూమిపూజ చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. నాయకులు జక్కం అశోక్, పుప్పాల అశోక్, ముత్యాల రాములు, మోత్కు భూమన్న, గిర్మాజి గోపి, లడ్డు గంగాధర్, చొక్కాయి గంగారెడ్డి, బూత్‌పురం మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు పూర్తి



బోధన్‌టౌన్(బోధన్): సోమవారం రంజాన్ పండుగ రోజున ముస్లింలు ప్రార్థన చేయడానికి అనువుగా బోధన్ పట్టణ శివారులోని ఈద్గా వద్ద అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటలకు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమవుతాయని ఈద్గా కమిటీ ప్రతినిధులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పనులను పర్యవేక్షించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నీలాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విండో చైర్మన్ ఇమాంబేగ్



గోవూర్‌లో.. ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా

రెంజల్(బోధన్): ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నీలా విండో చైర్మన్ ఇమాంబేగ్ సూచించారు. ఆదివారం విండో ఆధ్వర్యంలో నీలాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి నిబంధనల ప్రకారం తీసుకురావాలని సూచించారు. సీఈవో రాందాస్, డైరెక్టర్లు లాయక్ అలీబేగ్, అంజుమ్ సుల్తానా, బొంకన్‌పల్లి మదారి, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

మోస్రా పరిధిలో..

వర్ని(మోస్రా): మోస్రా మండల కేంద్రంలో, గోవూర్‌లో సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు.

వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలి

బోధన్: యాసంగి సీజన్ వరి పంట కోతలు ఊపందుకున్న స్థితిలో కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.గంగాధర్ అప్ప, పల్లపు వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్‌లో రైతులు ఆరబోసిన వడ్లను నాయకులు పరిశీలించారు. త్వరగా కొనుగోళ్లు ప్రారంభిస్తే మేలు జరుగుతుందని.. అకాల వర్షాలు కురిస్తే రైతులు అపార నష్టాలకు గురయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రావు, పల్లె హన్మాండ్లు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సాలంపాడ్ క్యాంప్‌లో వడ్లను పరిశీలిస్తున్న రైతు సంఘం నేతలు

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 వీర ధీర శూరన్ పార్ట్-2(తెలుగు)-9.45, 1.05, 7.30, 10.50, కోర్ట్(తెలుగు)-4.25

స్క్రీన్-2 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.25, రాబిన్‌హుడ్(తెలుగు)-1.10, 4.20, 7.30,10.40

స్క్రీన్-3 ఎల్-2 ఎంపురాన్-10.00, 4.20, 10.40, మ్యాడ్ స్క్వేర్-1.35, 7.55

స్క్రీన్-4 రాబిన్‌హుడ్(తెలుగు)-10.00, కోర్ట్-1.10 మ్యాడ్ స్క్వేర్-4.15, 10.35



మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,800	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	83,805		

– నిజామాబాద్ బిజినెస్

‘సెల్ టవర్’ల పన్ను ఎగవేత

- ఆదాయం కోల్పోతున్న గ్రామాలు
- పట్టించుకోని అధికారులు

నందిపేట్(ఆర్మూర్): రూ.కోట్లలో వ్యాపారం చేస్తున్న సెల్ ఫోన్ నెట్‌వర్క్ కంపెనీలు జీపీలకు ఏడాదికోసారి చెల్లించాల్సిన పన్నులను ఎగ్గొడుతున్నాయి. నందిపేట మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో పలు కంపెనీలకు చెందిన సుమారు 50 సెల్‌ఫోన్ టవర్లున్నాయి. జీపీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వాటికి సంబంధించిన పన్నులు వసూలు కావడం లేదు. ఎప్పుడూ ఇంటి పన్నుల వెంటపడే సిబ్బంది సెల్‌ఫోన్ టవర్ల పన్నుల వసూలు కోసం ఎందుకు ప్రయత్నించడం లేదో అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఏడాదికి రూ.2వేలకు పైగా పన్ను

మండల కేంద్రంలో పది సెల్ టవర్లు ఉన్నాయి. ఆయా కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకుని ఒక్క టవరుకే ఆయా కంపెనీలకు చెందిన టవర్ల పరికరాలను అమర్చుకుని రూ. కోట్లలో వ్యాపారం చేస్తున్నాయి. టవరు ఏర్పాటు చేసే స్థలంలో టవరుతో పాటు జనరేటర్, గది నిర్మాణం అంతా కలిపి సుమారు 200 నుంచి 400 గజాల స్థలంలో ఉన్నాయి. పంచాయతీ లెక్కల ప్రకారం ఎంత చిన్న పంచాయతీకి అయినా ఏడాదికి కనీసం రూ. 2 వేలకు పైగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క మండల కేంద్రంలోనే ఒక్కో టవర్‌కు ఏడాదికి రూ.30 వేల వరకు ఆదాయం పోతోంది. అలాగే మండలంలోని సెల్ టవర్ల మూలంగా గ్రామపంచాయతీలకు ఏడాదికి సుమారుగా రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల ఆదాయం కోల్పోతున్నాయి.

అనుమతులతో పాటు రూ.10 వేలు..

సెల్ టవర్ నిర్మాణానికి ముందుగా టవర్ ఏర్పాటు చేసిన స్థలానికి సంబంధించిన పత్రాలతోపాటు జీపీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. గ్రామపంచాయతీ సెల్ టవరు నుంచి పంచాయతీకి రూ. 10వేలు రుసుం కట్టించుకోవాల్సి ఉంటుంది. డబ్బులు చెల్లించగానే రసీదు ఇచ్చి అక్కడున్న విస్తీర్ణాన్ని బట్టి ఏడాదికి ఎంత పన్ను అనేది అప్పుడే గుర్తించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రతి ఏడాది పంచాయతీకి టవర్ల కంపెనీల నుంచి పన్ను కట్టించుకోవాలి. కానీ కొన్ని టవర్లకు అనుమతులు లేకుండానే ఏర్పాటు చేసుకుని దర్జాగా నడిపించుకుంటున్నారు. దీంతో జీపీకి రావాల్సిన ఆదాయాన్ని మర్చిపోయి అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంపెనీల నుంచి గ్రామాలకు పన్ను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు చేపడతాం

సెల్‌టవర్ల బకాయిలు వసూలు చేసేలా పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. పన్నులు వసూలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం. సెల్ టవర్ల పన్నుల వసూలుతో పంచాయతీలకు కూడ ఆదాయం సమకూరుతుంది.

– శ్రీనివాసరావు, ఎంపీడీవో, నందిపేట మండలం